ఘనంగా చిత్తారమ్మ జాతర


అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

సుభాష్‌నగర్: గాజులరామారంలోని శ్రీ చిత్తారమ్మ జాతర శనివారం ఘనంగా ముగిసింది.. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసి అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఆయన ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఆలయ కమిటీ అడ్వైజర్లు శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కమిటీ సభ్యులు సత్తయ్య, నర్సింహా, ఆర్.నర్సింహా, పెంటారెడ్డి, సామాజిక కార్యకర్త మల్లేష్, బీజేపీ నాయకుడు సదానందం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం


ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు సమస్యలను విన్నవిస్తున్న దృశ్యం..

నిజాంపేట్: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. శనివారం శంబీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను విన్నవించి పరిష్కరించాలని కోరగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు.

నాలా పనులను పునఃప్రారంభించాలి


ఎస్ఎన్‌డీపీ నాలాను పరిశీలిస్తున్న అధికారులు

నిజాంపేట్: నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి 19వ డివిజన్ పరిధిలో చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనులు మధ్యలో నిలిపివేయడంతో పరిసర కాలనీల ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ప్రైమ్ క్యాస్టల్, శ్రీకాసాని కృష్ణ ఇన్‌క్యూ, హైలాండ్ హోమ్స్ వాసులు కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లగా డీఈ దాసయ్య, శానిటేషన్ అధికారి సుకృతరెడ్డితో కలిసి శనివారం ఆయన పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ దాదాపు 200 రోజులుగా నాలా పనులు నిలిచిపోవడంతో మురుగునీటితో దోమల ఉధృతి పెరిగిందని, ఇప్పటికే పలువురు విషజ్వరాలు బారిన పడినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజాప్రతినిధులు తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని త్వరిత గతిన నాలా పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాలనీవాసులు శివశంకర్ రెడ్డి, నాగేశ్వరరావు, పేరారెడ్డి, జనార్దన్ రెడ్డి, బిందు, సుజాత, స్వప్న, ఝాన్సీ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు రూ.3 కోట్లు కేటాయింపు



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

పోచారం: మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ. 3 కోట్ల నిధులు కేటాయించినట్లు చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన శనివారం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కౌన్సిల్ ఆమోదంతో కేటాయించిన రూ. 3 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాలు, వైకుంఠధామాల అభివృద్ధి వంటి పనులు చేపడతామన్నారు. పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్లయిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభ్యుల సహకారంతో మరిన్ని మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. సమావేశంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వేమనరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కిడ్స్ ఆర్ కిడ్స్ స్కూల్ వార్షికోత్సవం


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన..

నిజాంపేట్: బాచుపల్లి సప్తపది గార్డెన్స్‌లోని కిడ్స్ ఆర్ కిడ్స్ స్కూల్ 18వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువుతో పాటు ఆటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమోంటోలు, ప్రశంసా పత్రాఆలు అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


గుండ్లపోచంపల్లి అపర్ణ ఎల్లో బెల్ట్స్ ప్రాజెక్ట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటరెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం జీడిమెట్లలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులతో పాటు వెనుక కూర్చునే వారు సైతం తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ జంపింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. విద్యార్థులు ఈ విషయమై తమ తల్లిదండ్రులతో పాటు చుట్టు పక్కల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఆల్వాన్ ట్రాఫిక్ సీఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

కుత్బుల్లాపూర్ : రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్, గుండ్లపోచంపల్లిలోని అపర్ణ ఎల్లో బెల్ట్స్ ప్రాజెక్ట్‌లో పని చేసే కార్మికులు శనివారం ర్యాలీ నిర్వహించారు. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, మద్యం తాగి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, వేగంగా డ్రైవింగ్ చేయడంతోనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరిస్తూ ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. సీహెచ్ సురేష్ బాబు, సురేంద్ర, అలీమ్ తోపాటు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

'పది'సన్నద్ధతకు స్పెషల్ పరీక్ష

గ్రాండ్ టెస్టు మాదిరిగా... వచ్చే నెల 5 నుంచి ప్రత్యేక పరీక్ష

- ఫిబ్రవరి 19 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలకూ షెడ్యూల్ ఖరారు
- మార్చి 18 నుంచి పదోతరగతి వార్షిక పరీక్షలు
- మేడ్చల్ జిల్లాలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య 46,838



సాక్షి, మేడ్చల్ జిల్లా: పదో తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుంచి ప్రారంభమవుతుండటంతో.. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రతీ రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ షెడ్యూల్ ఖరారు చేసింది. అయితే.. అంతకు విద్యార్థులను మరింతగా పరీక్షలకు సిద్ధం చేయటానికి గతంలో గ్రాండ్ టెస్టులను జిల్లా విద్యాశాఖ నిర్వహించింది.ఈ విద్యా సంవత్సరంలోనూ గ్రాండ్ టెస్టు మాదిరిగానే స్పెషల్ (ప్రత్యేక) పరీక్షలను ఫిబ్రవరి 5 నుంచి 12 వరకు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విద్యాసంవత్సరంలో 'పది'లో ఉత్తమ ఫలితాల సాధన ధ్యేయంగా జిల్లా విద్యాశాఖ ప్రత్యేక కృషి చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే ఎస్సీఈఆర్టీ 'లక్ష్యం' పేరిట ఈ విద్యాసంవత్సరంలో రూపొందించిన పత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులను కూడా నిర్వహిస్తున్నారు. ఇప్పుడు పదో తరగతి వార్షిక పరీక్షలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ,ఎయిడెడ్,ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న 46,838 మంది విద్యార్థులను మరింత సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక(స్పెషల్) పరీక్ష నిర్వహణకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్ర పాఠశాల విద్యాధికారులు పంపిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మేరకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ పేర్కొంది. ఈ పరీక్షలను మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షించనున్నారు.

ప్రత్యేక పరీక్షలకు సూచనలివే..

పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక(స్పెషల్) పరీక్ష నిర్వహణకు సంబంధించి ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ కొన్ని సూచనలు చేసింది. ఇప్పటికే నిర్వహించిన సంగ్రహణాత్మక పరీక్ష–1లో ఇవ్వని సిలబస్‌లోని పాఠ్యాంశాల ప్రశ్నలు ఉండాలని తెలిపింది. అక్టోబర్ నుంచి జనవరి సిలబస్‌కు సంబంధించినవిగా ఉండాలని పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాల్సి ఉంటుంది. పరీక్ష పూర్తి కాగానే వెంటనే సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాలి. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు సంబంధిత విషయాలపై ఉపాధ్యాయులు రెమిడియల్(పునశ్చరణ) తరగతులను నిర్వహించాల్సి ఉంటుంది.

ఎదులాబాద్ క్రికెట్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

ఘట్‌కేసర్: ఎదులాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లారెడ్డి క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను శనివారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఆవిష్కరించారు. విన్నర్‌కు రూ. 50 వేలు, రన్నర్‌కు రూ. 25 వేలు అందజేస్తారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ ధర్మారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శి రమేశ్, కొండల్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, బిక్షపతిగౌడ్, వార్డు సభ్యుడు శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్, నాగేశ్, రవి, శ్రీకాంత్, శేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

కీసర: నాగారం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నాగారం మున్సిపల్ చైర్మెన్ కొకుట్లచంద్రారెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్యసమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.3.5 కోట్ల నిధులను కేటాయిస్తున్నామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులనుండి రూ.1.27 కోట్లు, సాధారణ నిధులు రూ.1.70 కోట్లు, పట్టణ ప్రగతి నిధులనుండి 57 లక్షల 60 వేల నిధులను వెచ్చించి వివిధ కాలనీల్లో సీసీరోడ్డుపనులు, డ్రైనేజీ పనులు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బండారి మల్లేష్‌యాదవ్, కమిషనర్ రాజేంద్రకుమార్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, సానిటరీఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగవరంలో క్రికెట్ టోర్నమెంట్

మేడ్చల్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో యువకుల కోసం క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన టోర్నమెంట్‌లో మండలంలోని వివిధ గ్రామాల జట్లు పాల్గొన్నాయి. శనివారం నిర్వహించిన ఫైనల్స్‌లో రైజింగ్ బుల్స్ జట్టు, ఈగల్స్ టీం లు తలపడగా రైజింగ్ బుల్స్ జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు జెడ్పీటీసీ శైలజారెడ్డి,సర్పంచ్ విజయానందరెడ్డిలు బహుమతులు అందజేశారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి


ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరించిన సంక్షేమ సంఘాల నాయకులు

కుత్బుల్లాపూర్: తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కృతజ్ఞత యాత్రలో భాగంగా శనివారం ఆయన నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్‌లోని 25వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆల్విన్ రిటైర్డ్ ఎంప్లాయీస్‌తో ఎన్టీఆర్ పార్కులో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మార్గదర్శకత్వంలో కేటీఆర్ సహాయ సహకారాలతో నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించామన్నారు. సంక్షేమ ఫలాలు సైతం అన్ని వర్గాల ప్రజలకు అందజేశామన్నారు. తనను భారీ మెజార్టీతో మూడోసారి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగ రాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


ఆల్ ఇన్‌వన్ స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు..

కుత్బుల్లాపూర్: నిజాంపేట్‌కు చెందిన వెల్ విషర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం షాపూర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు మురళీ మాట్లాడుతూ టెన్త్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి తాము అందజేసిన స్టడీ మెటీరియల్ దోహద పడతుందన్నారు. పాఠశాలల్లో వసతులను మెరుగు పరచడానికి, విద్యార్థుల ఉన్నతికి తమ సంస్థ ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుమంత్, ప్రదీఫ్, సేవాభారతి సంస్థకు చెందిన సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కులకర్ణి ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు రామారావు, దుర్గయ్య, దస్తయ్య, రామచందర్, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 55 ను ఉపసంహరించుకోవాలి


ఐడీపీఎల్ వద్ద నిలిచిపోయిన వాహనాలు

రంగారెడ్డినగర్: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 55 ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) చింతల్ నగర శాఖ ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తాలో చేపట్టిన రాస్తారోకో ఉద్రిక్తతకు దారి తీసింది.. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ జీరో నెంబరు 55తో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించేందుకు యత్నిస్తోందని, దీనిపై ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తే రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం అమానుషమన్నారు. జీఓ 55 ను వెంటనే ఉప సంహరించడంతో పాటు దాడికి పాల్పడిన పోలీస్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించడంతో అటు జీడిమెట్ల, ఇటు జగద్గిరి గుట్ట, బాలానగర్ ల వైపు నుండి వచ్చే వాహనాల రాకపోకలు స్తంభించాయి. బాలానగర్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సాయంత్రం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మృత్యుంజయ, చింతల్ నగర కార్యదర్శి జగదీష్ , నగర సంయుక్త కార్యదర్శి గౌతమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు..

'ప్రజావాణి'లో తప్పనిసరిగా పాల్గొనాలి

కుత్బుల్లాపూర్: ప్రజావాణి కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు విధిగా పాల్గొనాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అన్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ప్రజావాణికి అధికారులు తప్పకుండా హాజరు కావాలని, వివిధ సమస్యలపై వచ్చే ప్రజల వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

వాహనదారుడికి జరిమానా

కుత్బుల్లాపూర్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారుడికి మేడ్చల్ కోర్టు జరిమానా విధించింది.. ఆల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం సుచిత్ర సర్కిల్‌లో డ్రంకన్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి కారు నడుపుతూ చెన్నైకు చెందిన వారిష్ పట్టుబడ్డాడు. అధిక మోతాదులో మద్యం సేవించిన అతన్ని మేడ్చల్ సెవెన్త్ సెషన్స్ కోర్టులో హాజరు పరచగా రూ.10వేల జరిమానాతో పాటు మూడు రోజుల పాటు ట్రాఫిక్ డ్యూటీ చేయాల్సిందిగా స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ అరుణ ఆదేశాలు జారీ చేసినట్లు ఆల్వాల్ ట్రాఫిక్ సీఐ తెలిపారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి


సీఐ వెంకటేశ్వరెడ్డిని సత్కరిస్తున్న కోలా వెంకటేష్

సుభాష్‌నగర్: చదువుతో పాటు క్రీడలపై విద్యార్థులు ఆసక్తి కనబరచాలని సూరారం సీఐ వెంకటేశ్వరెడ్డి అన్నారు. శనివారం సూరారం నార్త్ సిటీ హైస్కూల్‌లో క్రీడా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఐ వెంకటేశ్వరరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ కోలా వెంకటేష్ ముదిరాజ్ ప్రశంసా ప్రతాలు అందజేశారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నిజాంపేట్: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు భౌరంపేట్ సబ్‌స్టేషన్ ఏఈ సాయికిరణ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మిలినియం ఇండస్ట్రీస్ ఏరియా, గండిమైసమ్మ, ఎస్‌బీవీకే కన్వెన్షన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

నిజాంపేట్ పరిధిలో..

- 11కేవీ నిజాంపేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిజాంపేట్ ప్రధాన రోడ్డు, పాలంపల్లి విల్లాస్, రత్నదీప్, గ్రీన్ ఎవెన్యూ, బాలాజీ పార్కు, బాలాజీ వెస్ట్ కౌంటీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నారు.

బాచుపల్లి పరిధిలో..

- బాచుపల్లి 11కేవీ ఏఈ టైర్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు దేవీహోమ్స్, సమంతక ఇన్‌ఫ్రా, మమత ఆస్పత్రి, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, అదే విధంగా 11కేవీ ఎస్ఎంఎస్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు బొల్లారం ఇండస్ట్రీ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు బాచుపల్లి ఏఈ శాంత కుమార్ తెలిపారు.

11 కేవి ఫీడర్స్ పరిధిలో..

- చింతల్: 11 కేవి ఫీడర్స్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్ డౌన్ ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ ఈశ్వర్–విమల్ పరిధిలోని గాంధీనగర్, శివాజీ స్టాచ్యూ, ఆల్పా కాంప్లెక్స్, రసూల్ పార్మా ఫీడర్ పరిధిలోని రసూల్ పార్మా, ప్రాగా రంగారెడ్డినగర్, శ్రీసాయి రెసిడెన్షియల్, ప్రకాశ్ ల్యాబ్, ఎస్‌కెఎం టెక్నాలజీ, టీసీ బాలానగర్ ఫీడర్ పరిధిలోని బాలానగర్, ఐడీపీఎల్, పూజా ఇండస్ట్రీస్, ఆగ్రో ఇండియా ఇంజనీరింగ్, వసంత టూల్స్ తదితర ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఇండోస్పింగ్ ఫీడర్ పరిధిలోని గాంధినగర్, రీగల్ రెక్సోనాల్, శివ ప్యాకింగ్, ఎల్ అండ్‌టీ ఫీడర్ పరిధిలో ఎల్ అండ్ టి వెంకటేశ్వర సైకిటోన్స్, గాంధీనగర్, శక్తిపురం ఫీడర్ పరిధిలో ప్రశాంత్ నగర్, జ్యోతి పాలిమర్స్, రాక్‌టూల్స్ నాలా, రాజీవ్‌గాంధీనగర్ ఫీడర్ పరిధిలోని ఐడీ ఫ్రెంచ్ ఫుడ్స్, ఎస్ఆర్ ఎంటర్‌ప్రైసెస్, డక్కన్స్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఫీజులో రాయితీ

ఘట్‌కేసర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పిస్తామని అనురాగ్ యూనివర్సిటీ (ఏయూ) సీఈఓ నీలిమా అన్నారు. వెంకటాపూర్ ఏయూలో అనురాగ్ సెట్–2024 (ఇంజనీరింగ్, వ్యవసాయం, నర్సింగ్)ను రిజిస్ట్రార్ బాలాజీ ఉట్లతో కలిసి సెట్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనురాగ్ సెట్–2024 టాపర్‌లకు రూ. 6.5 కోట్ల ఉపకారవేతనాలు అందజేస్తామని, ఎంసెట్‌లో 20,000 వరకు ర్యాంకు పొందిన విద్యార్థులకు ఫీజులో 50 శాతం, క్రీడాకారులకు 100 శాతం, ఎన్‌సీసీలో ప్రవేశం పొందిన విద్యార్థులకు కూడ ఉపకార వేతనం అందజేస్తామన్నారు. 600 మందికి పైగా విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా నేటి వరకు ఉద్యోగాలు పొందారని, అత్యధికంగా రూ. 38 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం లభించిందన్నారు. అనురాగ్ సెట్ ఫిబ్రవరి 11, 2024న ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో అనురాగ్ పల్లా, ప్రొఫెసర్లు తారాసింగ్, శ్రీనివాసరావు, విజయ్‌కుమార్, సుధీర్‌రెడ్డి, ముత్తారెడ్డి, పలు విభాగాల విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు ప్రారంభం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలల 7వ రాష్ట్ర స్థాయి క్రీడలు ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్‌లోని బుద్వేల్ కళాశాలలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా గురుకుల అదనపు కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, గౌరవ అతిథిగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి క్రీడల జెండాను ఆవిష్కరించారు. ఈ క్రీడల్లో తెలంగాణలోని 30 జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంఘిక సంక్షేమ డిగ్రీ మహిళ కళాశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని, గురుకుల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి విజేతలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అంకుషాపూర్ సర్పంచ్ జలజ, ఎంపీటీసీ శోభారాణి, అధికారులు నిరుపమ, నాగకళ్యాణి పాల్గొన్నారు.